## అధ్యాయము 30

# గుడారము కొరకు సూచనలు

## (భాగము 4)

30వ అధ్యాయము గుడారము యొక్క వివిధ భాగాలను తయారుచేయుట కొరకు యెహోవా యొక్క సూచనలతో ముగించబడెను. యాజకుల వస్త్రములు, ప్రతిష్ఠత, మరియు పని గూర్చి వివరించిన తరువాత (అధ్యాలు. 28; 29), ఆయన ధూప వేదిక తయారు చేయుటకు సూచనలు ఇచ్చెను (30:1-10). తరువాత, గుడారపు "సేవ" కొరకు అవసరమైన నిధులను సమకూర్చటానికి ప్రజలకు పన్ను విధించాలని ఆయన ఆజ్ఞాపించాడు (30:11-16). ఇత్తడి గంగాళము చివరిగా వివరించబడిన ఉపకరణము (30:17-21). అప్పుడు ఆయన "ప్రతిష్ఠాభిషేక తైలము" తయారుచేయుట మరియు వాడుట కొరకు (30:22-33) మరియు ధూప వేదిక కొరకు పరిమళ ద్రవ్యము కొరకు సూచనలిచ్చెను (30:34-38).

### ధూప వేదిక (30:1-10)

**1మరియు ధూపమువేయుటకు నీవు ఒక వేదికను చేయవలెను తుమ్మకఱ్ఱతో**
**దాని చేయవలెను. 2దాని పొడుగు ఒక మూర దాని వెడల్పు ఒక మూర. అది**
**చచ్చౌకముగా నుండవలెను. దాని యెత్తు రెండు మూరలు దాని కొమ్ములు దానితో**
**ఏకాండమై యుండవలెను. 3దాని పైభాగమునకును దాని నాలుగు ప్రక్కలను దాని**
**కొమ్ములకును మేలిమి బంగారురేకులు పొదిగించి దానికి చుట్టు బంగారు జవను**
**చేయవలెను. 4దాని జవకు దిగువను దానికి రెండు బంగారు ఉంగరములు చేయవలెను;**
**దాని రెండు ప్రక్కలయందలి దాని రెండు మూలలమీద వాటిని ఉంచవలెను. 5అవి దాని**
**మోయు మోతకఱ్ఱలకు స్థలములు. ఆ మోతకఱ్ఱలను తుమ్మకఱ్ఱతో చేసి వాటికి**
**బంగారురేకు పొదిగింపవలెను. 6సాక్ష్యపు మందసము నొద్దనుండు అడ్డతెర యెదుట,**
**అనగా శాసనములమీది కరుణాపీఠము నెదుట నీవు దానిని ఉంచవలెను; అక్కడ నేను**
**నిన్ను కలిసికొందును. 7అహరోను ప్రతిదినము ప్రొద్దున దానిమీద పరిమళద్రవ్యముల**
**ధూపము వేయవలెను. అతడు ప్రదీపములను చక్కపరచునప్పుడు దానిమీద ఆ**
**ధూపము వేయవలెను. 8మరియు సాయంకాలమందు అహరోను ప్రదీపములను**
**వెలిగించునప్పుడు దాని మీద ధూపము వేయవలెను. అది మీ తరతరములకు**
**యెహోవా సన్నిధిని నిత్యమైన ధూపము. 9మీరు దానిమీద అన్యధూపమునైనను**

**దహనబలి సంబంధమైన ద్రవ్యమునైనను నైవేద్యమునైనను అర్పింపకూడదు; పానీయమునైనను దానిమీద పోయకూడదు. [10]మరియు అహరోను సంవత్సరమున కొకసారి ప్రాయశ్చిత్తార్థమైన పాపపరిహారార్థబాలి రక్తమువలన దాని కొమ్ముల నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయవలెను. మీ తరతరములకు సంవత్సరమునకు ఒకసారి అతడు దాని నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయవలెను. ఇది యెహోవాకు అతి పరిశుద్ధమైనది.**

యెహోవా ధూపవేదిక నిర్మించుటకు సూచనలను ఆయన గుడారము యొక్క వర్ణన దాదాపుగా ముగించే వరకు ఆలస్యము చేసెను. 25వ అధ్యాయంలో, గుడారము యొక్క ఇతర గృహోపకరణాలు ముందుగా వర్ణించబడెను. ఈ గ్రంథ భాగము నుండి స్పష్టముగా ఇతర వస్తువుల నుండి ధూప వేదికను వేరుచేయుటకు కారణము లేదని తెలియును. బహుశా 30వ అధ్యాయంలో బలిపీఠం కొరకు సూచనలు ఇవ్వబడెను ఎందుకనగా అవి కలిగియున్న సమాచారము యాజకుని యొక్క పాత్రకు సంబంధించినది, ఇది అధ్యాయాలు 28 మరియు 29 యొక్క అంశము. యాజకుడు అర్పణలు రోజుకు రెండుసార్లు ఇవ్వవలసినట్లు (29:38, 39), అతడు దీపములను చక్కదిద్ది మరియు ధూపమును రోజుకు రెండుమార్లు అర్పింపవలెను (30:7, 8) మరియు సంవత్సరమునకు ఒకసారి ధూపవేదికపై ప్రాయశ్చిత్తము చేయవలెను (30:10).

**వచనములు 1-3. వేదిక** కొరకు నియామకాలకు ఈ సూచనలు గజిబిజిగా ఉండవచ్చు, కాని ఆ వివరణ అనుసరించుటకు సులువు. అది **తుమ్మకర్రతో** చేయబడి **బంగారముతో** పొదిగింపవలెను, అతి పరిశుద్ధ స్థలము ఉపకరణమునకు మరింత దగ్గరగా సరిపడునట్లు. **దాని పొడుగు ఒక మూర, మరియు దాని వెడల్పు ఒక మూర, అది చచ్చౌకముగా నుండవలెను, మరియు దాని యెత్తు రెండు మూరలు.** వేదికకు **కొమ్ములు**, జవలు, నాలుగు ప్రక్కలనుండి కొమ్ముల వంటివి ఉండవలెను. చివరిగా, దాని పైభాగమునకు ఒక **బంగారు జవను** పొదిగింపవలెను.

**వచనములు 4, 5.** గుడారములో ఇతర ఉపకరణముల వలె, ఇదిచిన్నగా ఉండవలెను. అందువలన, దానికి **బంగారు ఉంగరములు** మరియు **మోత కర్రలు,** ఏవైతే **తుమ్మకర్రతో** చేయబడి **బంగారముతో** పొదిగింపబడెను. ఈ మోతకర్రలు వేదికను తాకకుండా దానిని మోయుటకు సాధ్యము చేసెను.

**వచనము 6.** దేవుడు ధూప**వేదిక సాక్ష్యపు మందసము నొద్దనుండు అడ్డతెర యెదుట, అనగా శాసనములమీది కరుణాపీఠము నెదుట** ఉంచవలెను. వ్యాఖ్యాతలు ఈ వాక్యము వేదికను దాని పరిశుద్ధ స్థలములో ఉంచునని, పరిశుద్ధ స్థలము నుండి అతి పరిశుద్ధ స్థలమును వేరుచేయు అడ్డతెర యెదుట అని అంగీకరించుదురు.[1] గుడార నిర్మాణ సమయంలో, మోషే "ప్రత్యక్షపు గుడారములో అడ్డ తెరయెదుట బంగారు ధూపవేదికను ఉంచెను" (40:26). వేదిక అతి పరిశుద్ధ స్థలములో కంటె, పరిశుద్ధ స్థలములో ఉంచబడు దృశ్యము, వేదికపై యాజకులు ప్రతిదినము ధూపము వేయవలెనను వాస్తవముతో స్థిరపరచబడెను (30:7, 8) కాని సంవత్సరమునకు ఒకసారి ప్రాయశ్చిత్త దినమున తప్ప అతి పరిశుద్ధ స్థలములోనికి ప్రవేశము నిషేధము (లేవీయ. 16:34; హెబ్రీ. 9:7). ఆ రోజుకు సంబంధించి, ప్రధాన యాజకులకు ఈ

సూచనలు ఇవ్వబడెను:

> యెహోవా సన్నిధినున్న ధూపపీఠము మీద నుండి ధూపార్తెడు నిప్పులను, తన పిడికెళ్లతో పరిమళ ధూపచూర్ణమును తీసికొని అడ్డతెర లోపలికి వాటిని తెచ్చి తాను చావకుండునట్లు, ఆ ధూపము మేఘము వలె శాసనముల మీదనున్న కరుణాపీఠమును కమ్ముటకు, యెహోవా సన్నిధిని ఆ అగ్నిమీద ఆ ధూపద్రవ్యమును వేయవలెను (లేవీయ. 16:12, 13).

ఈ వాక్యమును బట్టి, ధూపము అడ్డతెర లోపలే (అతి పరిశుద్ధ స్థలము లోపల) - కాని ఒక "అగ్ని మీద"నే కాని వేదికపై వేయకూడదు.[2]

హెబ్రీయులకు 9:3, 4, "రెండవ తెరకు ఆవల" "అతిపరిశుద్ధ" స్థలములో, "సువర్ణధూపార్తియు" మరియు "నిబంధన మందసము" ఉంచబడుట సూచించును. కొన్ని యూదుల రచనలు కూడా ధూప వేదిక అతి పరిశుద్ధ స్థలములో ఉంచబడినట్లు కనబడును. ఉదాహరణకు, కొంత అప్రసిద్ధ సాహిత్యము (2 Baruch 6:7; 2 Maccabees 2:5) వేదిక అతి పరిశుద్ధ స్థలములో ఉండెనని అర్థమిచ్చునట్లు అనువదింపబడెను. అయితే, ఒకవేళ 2 Baruchలో ఉన్న ప్రకరణ సూచించినట్లు ధూప వేదిక అతిపరిశుద్ధ స్థలములో ఉంటె, అదిఅతి పరిశుద్ధ స్థలములో "అడ్డతెర, పరిశుద్ధ వస్త్రము, కరుణాపీఠము, రెండు శాసనములు [మరియు] యాజకుల యొక్క పరిశుద్ధ వస్త్రములు" కూడా ఉండెనని సూచించును. అడ్డతెర, వస్త్రములు, మరియు యాజక వస్త్రములు అతి పరిశుద్ధ స్థలములో కనుగొనబడలేదు, అలాగే ధూపవేదిక కూడా అక్కడ కనుగొనబడలేదు. దానికితోడు, "అడ్డతెర" నిజానికిఅతి పరిశుద్ధ స్థలమును పరిశుద్ధ స్థలము నుండి వేరుచేయును, 2 Baruch రచయితకు బహుశా తాను ప్రస్తావించిన విషయాలు అతి పరిశుద్ధ స్థలములో కనుగొనబడునని అయివుండక పోవచ్చు, కాని అవి కేవలం దానిని కలిగియుండడం. అలాగే 2 Maccabees వాక్యము వాస్తవానికి అతిపరిశుద్ధ స్థలములో ధూపవేదిక ఉన్నదని కూడా చెప్పలేదు.

పాత నిబంధన నుండి ఆధారము ధూప వేదిక అడ్డ తెర దగ్గరగా కాని పరిశుద్ధ స్థలము లోపల ఉంచబడిన దృశ్యమును సమర్థించును. హెబ్రీలో నున్న వాక్యము అర్థము చేసికొని "ధూపవేదిక" *అనుగుణంగా,* లేక అతి పరిశుద్ధ స్థలమునకు, దగ్గరగా కలిసియున్నది అని చెప్పెను. ఈ దృశ్యము అనుమతించదగినది, ఎందుకనగా అది ప్రత్యేకముగా ధూప వేదిక గుడారము యొక్క ఆ భాగములో ఉన్నట్లు చెప్పుట కంటె "అతి పరిశుద్ధ స్థలమును" "సువర్ణధూపార్తి కలిగి యున్నట్లు," మాటలాడెను.[3]

**వచనములు 7-9.** ఈ వాక్యము ఆ వేదిక ఎలా వాడాలో వివరించును. ప్రతి ఉదయము మరియు ప్రతి సాయంకాలము, అక్కడ ఒక యాజకుడు **పరిమళ ద్రవ్యముల ధూపమును వే**యవలెను. ఈ సూచనలలో రెండు ప్రతికూలతలు ఉండెను. మొదటిగా, యాజకులు **అన్యధూపమును** వేయకూడదు. John I. Durham ఈ పదమును "అపవిత్ర ధూపము"గా అనువదించి మరియు అప్పుడు ఈ క్రింది గమనికను కలిపెను: "'అన్యధూపము,' అనగా, సాధారణ పని కొరకు తయారుచేయబడి మరియు వాడబడును."[4] ఇతర సంస్కరణలు "ఆమోదింప బడని ధూపము" (NJB; NEB),

"అపవిత్ర ధూపము" (NRSV), "ఏ ఇతర ధూపము" (NIV), మరియు "గౌరవంలేని ధూపము" (NAB) అని కలిగియుండెను. వారుమరి ప్రత్యేకముగా ఆ ఉద్దేశము కొరకు మాత్రమె తయారు చేసిన ధూపము అర్పింపవలెను (30:34-38). రెండవది, ఈ వేదిక పై **దహనబలినైనను**, **ద్రవ్యమునైనను**, లేక **పానీయమునైనను** పోయకూడదు; ఆ అర్పణల కొరకు దహనబలిపీఠము పాళెములో ఉండెను.

**వచనము 10.** ధూప వేదిక వార్షిక ప్రాయశ్చిత్త దినమున వాడవలెను; ఆ దినమున, ప్రధాన యాజకుడు **ప్రాయశ్చిత్తార్థమైన పాపపరిహారార్థ బలి రక్తము వలన ప్రాయశ్చిత్తము చేయవలెను** (లేవీయ. 23:27 చూడుము). దాని పనితీరు వలన, అది **యెహోవాకు అతి పరిశుద్ధమైనది.**

ఆ ధూపము యొక్క సువాసన ఆ పరిశుద్ధ స్థలమును ఒక ఏకైక పరిమళముతో నింపెను, అతి పరిశుద్ధ స్థలములోనికి కూడా చొచ్చుకొనిపోవు ఒక సుగంధ సువాసన. అందువలన, ధూప వేదిక అతి పరిశుద్ధ స్థలమునకు దగ్గరగా సంబంధించినది, అక్కడ అడ్డతెర వెనుక దేవుడు తన ప్రజలతో కలిసికొనును (30:6). దాని పరిశుద్ధత దానిపై "అన్యధూపము" వేయుటచేత రాజీ పడకూడదు (లేవీయ. 10:1-3). ధూపవేదిక నుండి ధూపము ఒక మేఘమును ఉత్పత్తి చేసి దేవుని యొక్క సన్నిధి రెండింతల ప్రభావమునకు చిహ్నముగా మరియు ప్రధాన యాజకుడు అతి పరిశుద్ధ స్థలమునకు ప్రవేశించు చున్నప్పుడు అతనిని కాపాడును (లేవీయ. 16:13). క్రైస్తవ యుగమునకు సంబంధించి, ఈ ఆచరణ బహుశా ప్రార్థనను మంచిగా ప్రాతినిధ్యం చేయును. ప్రకటన 8:3, 4లో ధూపము "పరిశుద్ధుల ప్రార్థన"తో జతచేయబడును.

## అవసరమైన పన్ను (30:11-16)

**11-12మరియు యెహోవా మోషేతో ఇట్లనెను - నీవు ఇశ్రాయేలీయులను లెక్కింపవలెను. వారు లెక్కింపబడు వేళకు ప్రతివాడు యెహోవాకు తన ప్రాణపరిక్రయ ధనము నిచ్చుకొనవలెను. ఆలాగు చేసినయెడల నీవు వారిని లెక్కించునప్పుడు వారిలో ఏ తెగులును పుట్టదు. 13వారి ఇయ్యవలసినది ఏమనగా, లెక్కింపబడినవారిలో చేరు ప్రతివాడును పరిశుద్ధస్థలము యొక్క తులమునుబట్టి అర తులము ఇయ్యవలెను. ఆ తులము యిరువది చిన్నములు. ఆ అరతులము యెహోవాకు ప్రతిష్ఠార్పణ. 14ఇరువది సంవత్సరములుగాని అంతకంటె యెక్కువ వయస్సు గాని గలవారై లెక్కింపబడినవారిలో చేరు ప్రతివాడును యెహోవాకు అర్పణ నియ్యవలెను. 15అది మీ ప్రాణములకు పరిక్రయధనముగా నుండునట్లు యెహోవాకు అర్పణ ఇచ్చునప్పుడు ధనవంతుడు అరతులముకంటె ఎక్కువ ఇయ్యకూడదు. బీదవాడు తక్కువ ఇయ్యకూడదు. 16నీవు ఇశ్రాయేలీయుల యొద్దనుండి ప్రాయశ్చిత్తార్థమైన వెండి తీసికొని ప్రత్యక్షపు గుడారముయొక్క సేవనిమిత్తము దాని నియమింపవలెను. మీకు ప్రాయశ్చిత్తము కలుగునట్లు అది యెహోవా సన్నిధిని ఇశ్రాయేలీయులకు జ్ఞాపకార్థముగా నుండును.**

వచనములు 11 నుండి 16 వరకు సహకారము కొరకు ఐదు కారణములు ఇచ్చును. (1) ఇది ప్రతి మనుష్యుడు ఒక "పరిక్రయ ధనము"ను (כֹּפֶר, *koper*) తన

కొరకు ఇయ్యవలెను (30:12). Durham ఆ పదమును "ప్రాయశ్చిత్త ధనము"గా అనువదించి మరియు అప్పుడు ఈ గమనికను జతచేసెను: "ప్రాణధనము, పరిక్రయ, ప్రాయశ్చిత్త చెల్లింపు."[5] Walter C. Kaiser, Jr., "పరిక్రయధనము" అనే పదమునకు "ఒకప్రత్యామ్నాయంగా విడుదల లేక విమోచించు" అని అర్థమని చెప్పెను.[6] (2) ఇది లెక్కింపబడినప్పుడు "ఏ తెగులును" ఇశ్రాయేలీయుల మధ్య ఉండకుండా ఇయ్యవలెను (30:12). (3) ఇది ఇశ్రాయేలీయుల చేత "ప్రాయశ్చిత్తము చేయుటకు" వారికివారు ఇయ్యవలెను మరియు అందువలన "ప్రాయశ్చిత్త ధనము"గా పిలువబడును (30:15, 16). (4) ఇది "ప్రత్యక్షపు గుడారము యొక్క సేవ నిమిత్తము" ఇయ్యవలెను (30:16). (5) ఇది "యెహోవా సన్నిధిని ఇశ్రాయేలీయులకు జ్ఞాపకార్థముగా నుండును" (30:16).

ఈ ఆలోచనలు అవసరమైన సహకారము కొరకు రెండు కారణాలు మరియు రెండు సాధ్యమైన ఫలితాలుగా సంక్షిప్తం చేయవచ్చు. ఇశ్రాయేలీయులు వారి పాపముల కొరకు "ప్రాయశ్చిత్తము చేయవలెను," లేక అర తులము వారికొరకు వారు "పరిక్రయము"గా ఇయ్యవలెను. అలాగే, ఈ సహకారము "ప్రత్యక్షపు గుడారము యొక్క సేవనిమిత్తము" సహాయపడును. ఒకవేళ వయు ఇయ్యకపోతే, వారు తెగులుచే మొత్తబడుదురు ఎందుకనగా వారు అవిధేయులుగా ఉండి మరియు వారి పాపములకు ప్రాయశ్చిత్తము నొందరు. ఒకవేళ వారు, వారు లెక్కింపబడినట్లుగా ఇస్తే, వారు జ్ఞాపకార్థముగా నుండి మరియు దేవునిచేత ఆశీర్వదింపబడును.

**వచనములు 11, 12.** 30:11-16లో దేవుని యొక్క సూచనల విశ్లేషణ, గుడారమునకు ఏమి నిర్మించవలెను నుండి గుడారము సేవ ఎలా పోషించబడాలి అనే దానికి మరలా మారును.

**యెహోవా మోషేతో ఒక పరిక్రయ ధనమును** లేక పన్ను గుడారమును సహకరించునని, ఏదైతే **లెక్కింపబడుట** ద్వారా లెక్కింపబడవచ్చు. విరాళాలకు ఫలితమిచ్చిన ఇశ్రాయేలు లెక్కింపు 38:26లో ప్రస్తావించినట్లు ఎప్పుడు జరిగెను? ఇవ్వబడిన మొత్తము యిరువది సంవత్సరముల మనుష్యులు మరియు సంఖ్యాకాండము 1:45, 46లో మాటలాడిన ఆపైన లెక్కించబడిన వారితో 603,550 పురుషులు, ఖచ్చితముగా సహసంబంధము కలిగియుండును. అయితే సంఖ్యాకాండము 1:1 యెహోవా "వారు ఐగుప్తు దేశము నుండి బయలువెళ్లిన రెండవ సంవత్సరము రెండవ నెల మొదటి తేదిని," ప్రజా సంఖ్య లెక్కించుమని ఆజ్ఞ ఇచ్చినట్లు పేర్కొనును. ఇది గుడారము నిర్మించబడి మరియు పూర్తియైన తరువాత, "రెండవ సంవత్సరమున మొదటి నెలలో మొదటి దినమున" (40:17). ఒకవేళ లెక్కింపు గుడారము నిర్మింపబడిన తరువాత వరకు తీసికొనకపోతే, లెక్కింపబడుట ద్వారా పొందిన వెండి మందిర నిర్మాణములో ఎలా వాడబడెను?

సంఖ్యాకాండము 1లో సూచించబడిన దానికన్నా ముందు లెక్కింపు జరిగెను అనునది సరియైన సమాధానము. ఈ తరువాతి లెక్కింపు ఒక వేరేవిధమైన పనికొరకు జరుపబడెను: ఎంతమంది పురుషులు ఇశ్రాయేలు యొక్క సైన్యములో పోరాడుటకు అందుబాటులో ఉండెను అనేది సూచించుటకు జరుపబడెను (సంఖ్యా. 1:2, 3). ఒకవేళ

రెండు లెక్కింపులు ఉంటె, ఒకే సంఖ్యకు ఫలితమిచ్చెననే వాస్తవములో ఆశ్చర్యము లేదు.

**వచనములు 13, 14.** దేవునికి అవసరమైన పద్ధతి 30:11-16లో ఒక పన్ను అయివుండగా, అది **యెహోవాకు ఒక అర్పణ**గా కూడా పిలువబడును. ఈ పన్ను, **ఇరువది సంవత్సరములుగాని అంతకంటె యెక్కువ వయస్సు గల** ప్రతివానిపై విధింపబడును. ఒక తులము బరువు యొక్క ఒక కొలత. "అర తులము" అనేది ఒక ప్రశస్త లోహము యొక్క బరువు, బహుశా వెండి. Ovid R. Sellers ఒక అర తులమును 5.7 గ్రాములు, లేక 0.2 ఔన్స్కు సమానము చేసెను.[7] "పరిశుద్ధ స్థలము యొక్క తులము" యొక్క అర్థము అస్పష్టము; ఇతర పరిస్థుతులలో వాడే తులము నుండి పరిశుద్ధస్థలమునకు వాడే తులమువ్యత్యాసమని చూపుటకు సూచించబడియుండవచ్చు. (ఆ వ్యక్తీకరణ 30:24; 38:25, 26లో కూడా వాడబడెను.)

**వచనము 15. ధనవంతుడు ఎక్కువ ఇయ్యకూడదు మరియు బీదవాడు తక్కువ ఇయ్యకూడదు:** ఈ వాక్య భాగము యెహోవా ఎదుట అందరు సమానమని మరియు న్యాయంగా అవసరమైన దాని యొక్క ప్రాముఖ్యతను ప్రస్ఫుటము చేయును.[8] ధనవంతులు మంచిగా దానికి చెల్లించగలరు గనుకఒకవేళ ఎవరైనా ధనవంతులు మరియు బీదవారు ఒకే మొత్తము చెల్లించడం బాగుగా లేదని అభ్యంతరపెడితే, అవసరమైన ధనము బీదలు కూడా చెల్లించ గలిగినంత తక్కువ అనేది సమాధానము.

**వచనము 16. ఇశ్రాయేలీయుల ప్రాయశ్చిత్తము** కొరకు పన్ను ఇయ్యవలెను.[9] **ప్రాయశ్చిత్తము చేయుటకు** (כִּפֶּר, *kipper*) పాపములను "కప్పుటకు" అనే ఆలోచనను సూచించును. అయితే, వాస్తవ వెలుగులో ప్రాయశ్చిత్తము దహనబలి యొక్క బలిపీఠము కొరకు చేయబడును (29:36), ఆ పదమునకు ఒకవిస్తుత అర్థము ఉండి యుండవచ్చు. దాని అర్థము "పవిత్రపరచుటకు" లేక "ప్రతిష్ఠించుటకు" అని కూడా అయివుండవచ్చు. ఆ నిర్వచనము ఈ వాక్యములో సరిగ్గా సరిపోవును. యాజకులు యెహోవా యొక్క సేవకు పవిత్రపరచబడునట్లు (అధ్యా. 29), మరియు బలిపీఠం యెహోవాకు ప్రతిష్ఠితమైనట్లుగా, మొత్తం పురుష జనాభా ఉత్సవముగా పవిత్రపరచబడి మరియు యెహోవాకు ప్రతిష్ఠితము చేయబడాలి.

16వ వచనము గుడారము యొక్క **సేవ నిమిత్తము** పన్ను అని కూడా చెప్పును. ఆ సహకారము గుడారము నిర్మించుట కొరకా లేక దానిని కొనసాగించు ఖర్చులకా? 16వ వచనంలో పదజాలము ఆ పన్ను నిరంతరము (బహుశా వార్షికముగా) గుడారము సేవ నిమిత్తము ఇయ్యవలెనని అన్నట్లుగా అనిపించును. ఉదాహరణకు, ప్రతి సంవత్సరం అర్పణకు ఏడు వందలకు పైగా గొర్రెపిల్లల కొరకు ధనము (29:38, 39) ఎలాగైనా ఇవ్వబడాలి. నిజానికి, ఆ పన్ను ఒక సంప్రదాయముగా మారెననుటకు ఆధారము ఉండెను. R. Alan Cole, "తరువాత, ఆ 'అర తులము' ఆ గుడారము యొక్క వార్షిక పన్నుగా మారెను (మత్తయి 17:24). నెహెమ్యా 10:32లో దాని పూర్వ సుదీర్ఘ కాల వసూలుగా చూడవచ్చు."[10] అయితే, ఈ అవసరత యొక్క పరిపూర్ణత 38వ అధ్యాయంలో ఈ విరాళము నుండిస్వీకరించిన ధనము గుడార నిర్మాణమునకు వాడబడెనని సూచించును. ఒకరు, అందువలన, ఆ ఉద్దేశము కొరకు జీవితకాల

విరాళముగా ఆ పన్ను విధింపబడును.[11] బహుశా ఆ సమస్యకు, 30:16 సూచించునట్లు, పన్ను క్రమముగా తీసికొనబడవలెను, కాని మొదట స్వీకరించినది గుడార నిర్మాణమునకు వాడవలెను అని చెప్పుట సరియైన సమాధానము. ఆ తరువాత, అక్కడ ఒక గుడారము ఉన్నంతవరకు ఆ గుడారము యొక్క సేవ నిమిత్తము ధనము అవసరం లేదు.

## ఇత్తడి గంగాళము (30:17-21)

**17మరియు యెహోవా మోషేతో ఇట్లనెను - కడుగుకొనుటకు నీవు ఇత్తడితో దానికొక గంగాళమును ఇత్తడి పీటను చేసి 18ప్రత్యక్షపు గుడారమునకు బలిపీఠమునకు నడుమ దానిని ఉంచి నీళ్లతో నింపవలెను. 19ఆ నీళ్లతో అహరోనును అతని కుమారులును తమ చేతులను కాళ్లను కడుగుకొనవలెను. 20వారు ప్రత్యక్షపు గుడారములోనికి వెళ్లునప్పుడును సేవచేసి యెహోవాకు హోమధూపము నర్పించుటకు బలిపీఠము నొద్దకు వచ్చునప్పుడును తాము చావకుండునట్లు నీళ్లతో కడుగుకొనవలెను. 21తాము చావకయుండునట్లు తమ చేతులను కాళ్లను కడుగు కొనవలెను. అది, వారికి, అనగా అతనికిని అతని సంతతికిని వారి తరతరములకు నిత్యమైన కట్టడగా నుండును.**

**వచనములు 17, 18.** ధూప వేదికను నిర్మించుటకు సూచనలిచ్చినట్లుగా (30:1-10), **గంగాళము** తయారు చేయుటకు సూచనలు స్థానము తప్పినట్లు ఉండెను. గుడారము యొక్క ప్రాంగణంలో గంగాళము నిలుపబడెను; మరియొక వస్తువు ప్రాంగణంలో, దహనబలి బలిపీఠం, 27వ అధ్యాయంలో, ప్రాంగణ ఆవరణము చుట్టు వివరించబడెను. దీనికొరకు సాధ్యమైన వివరణ ఏదనగా ధూప వేదిక మరియు గంగాళము రెండింటికి సంబంధించిన సూచనలు యాజకుల యొక్క వస్త్రములు మరియు ప్రతిష్ఠతకు సంబంధించిన భాగాల వరకు ఆలస్యము చేయబడెను (అధ్యా. 28; 29). ధూప వేదిక మరియు గంగాళము యాజకత్వ విధులకు దగ్గరగా సంబంధిచినవి. వేదిక మరియు గంగాళము రెండింటి యొక్క వివరణలో యాజకత్వ పాత్ర ప్రస్ఫుటము చేయబడెను (30:7, 8, 9-21).

దహనబలి యొక్క బలిపీఠం ఇత్తడితో పొదిగింపబడినట్లుగా, గంగాళము **ఇత్తడి**తో చేయబడవలెను. అది **బలిపీఠమునకు** మరియు గుడార ప్రవేశమునకు **నడుమ** ఉంచబడవలెను. దాని యొక్క పరిణామము ఇవ్వబడలేదు.

**వచనములు 19-21.** గంగాళము నీళ్లతో నింపబడి కడుగుకొనుటకు వాడవలెను (29:4 చూడుము). యాజకుడు గుడారములోనికి **వెళ్లునప్పుడు** లేక **బలిపీఠము**పై నర్పించినప్పుడు లేక **హోమధూపము** వేయునప్పుడు, అతడు అతని **కాళ్లను చేతులను కడుగుకొనవలెను.** కేవలం అతని ఈ విధముగా కడుగుకొనినప్పుడు మాత్రమే పరిశుద్ధ స్థలములో ప్రవేశించుట సురక్షితము. కడుగుకొనుట ద్వారా పవిత్ర పరచుకొనకపోతే, దేవునిచేత అతడు చంపబడును. మరణ శిక్ష తీవ్రముగా కనబడును, కాని దేవుని యొక్క మరియు గుడారము యొక్క పరిశుద్ధత, ఏదైతే, అందువలన, దేవుని యొక్క గృహము దానిని ప్రస్ఫుటము చేయును. ఇది సంపూర్ణ విధేయత యొక్క అవసరతను

కూడా ఒత్తిడి చేయును. కడుగుకొనుట యొక్క ప్రాముఖ్యత విలక్షణ వాస్తవము ఏదనగా ఈ ఆజ్ఞ ఒక **నిత్యమైన కట్టడగా** యాజకులకు ఉండును.

క్రైస్తవ యుగములో గంగాళములో కడుగుకొనుట బాప్తిస్మముతో పోల్చబడును. James Burton Coffman అలాంటి శుద్ధీకరణ గూర్చి "క్రైస్తవ బాప్తిస్మము యొక్క అగ్రగామి అని చెప్పెను (తీతు. 3:5; ఎఫెసీ. 5:26)."[12] ఇప్పుడు, అప్పటిలా, దేవుని యొక్క "పరిశుద్ధ స్థలము"లోనికి వెళ్లువారు మొదటిగా నీటిలో తప్పక కడుగబడవలెను (ముంచబడవలెను) (అపొ. 2:38; 22:16; ఎఫెసీ. 5:26; హెబ్రీ. 10:22).

## ప్రతిష్ఠాభిషేక తైలము (30:22-33)

**[22]మరియు యెహోవా మోషేతో ఇట్లనెను - నీవు ముఖ్యమైన సుగంధ సంభారములలో [23]పరిశుద్ధస్థల సంబంధమైన తులముచొప్పున, అచ్చమైన గోపరసము ఐదువందల తులములును సుగంధముగల లవంగిపట్ట సగము, అనగా రెండువందల ఏబది తులముల యెత్తును, [24]నిమ్మగడ్డి నూనె రెండువందల ఏబది తులముల యెత్తును, లవంగిపట్ట ఐదువందల తులములును ఒలీవ నూనె సంభారమును మూడు పళ్లును తీసికొని [25]వాటిని ప్రతిష్ఠాభిషేక తైలము, అనగా సుగంధద్రవ్యమేళకుని పనియైన పరిమళ సంభారముగా చేయవలెను. అది ప్రతిష్ఠాభిషేక తైలమగును. [26]ఆ తైలముతో నీవు సాక్ష్యపు గుడారమును సాక్ష్యపు మందసమును [27]బల్లను దాని ఉపకరణములన్నిటిని దీప వృక్షమును దాని ఉపకరణములను ధూపవేదికను [28]దహన బలిపీఠమును దాని ఉపకరణములన్నిటిని గంగాళమును దాని పీటను అభిషేకించి [29]అవి అతిపరిశుద్ధమైనవిగా ఉండునట్లు వాటిని ప్రతిష్ఠింపవలెను. వాటిని తగులు ప్రతి వస్తువు ప్రతిష్ఠితమగును. [30]మరియు అహరోనును అతని కుమారులును నాకు యాజకులై యుండునట్లు నీవు వారిని అభిషేకించి ప్రతిష్ఠింపవలెను. [31]మరియు నీవు ఇశ్రాయేలీయులతో - ఇది మీ తరతరములకు నాకు ప్రతిష్ఠాభిషేకతైలమై యుండవలెను; [32]దానిని నర శరీరము మీద పోయకూడదు; దాని మేళనము చొప్పున దానివంటి దేనినైనను చేయకూడదు. అది ప్రతిష్ఠితమైనది, అది మీకు ప్రతిష్ఠితమైనదిగా నుండవలెను. [33]దానివంటిది కలుపువాడును అన్యునిమీద దానిని పోయువాడును తన ప్రజలలో నుండి కొట్టివేయబడవలెనని చెప్పుము.**

ప్రతిష్ఠాభిషేక తైలము తయారు చేయుటకు మరియు దానిని గుడారమును మరియు యాజకులను అభిషేకించుటకు రెండింటికి సూచనలు ఇవ్వబడెను. నిర్గమకాండము 40:9-16 ప్రతిష్ఠాభిషేక తైలమును ఉపయోగించుటకు ఆదేశములను మరలా చెప్పి మరియు మోషే వాటికి విధేయత చూపెనని చెప్పును. ఈ అధ్యాయంలో ఇతర సూచనల వలె, ఇవి యాజకుల యొక్క విధులకు దగ్గరగా సంబంధించినవి.

**వచనములు 22-24.** తైలము తయారీ కొరకు **గోపరసము, లవంగిపట్ట, సుగంధ లవంగి, నిమ్మగడ్డి,** మరియు **ఒలీవ నూనె** అవసరము. మొత్తమంతా కలిపి, చెప్పబడినవన్నీ కలిపితే, "సుమారు పదహారు పౌండ్ల లవంగి మరియు సుగంధ ద్రవ్యాలు మరియు ఒక గాలన్ ఒలీవ నూనె," ఒక మొత్తము Peter Enns, "ఒక ఖరీదైన

మరియు విపరీతమైన రెసిపీ కూడా" అని చెప్పేలా చేసెను.[13] Cole, "ఉపయోగించబడిన సుగంధములు అరుదు, ఖరీదైనవి మరియు పరిమళములు, ఇండియా లాంటి సుదూర ప్రదేశాలనుండి వర్తకము చేత వచ్చుచు, ఎందుకనగా, అరబియా సుగంధములను ఉత్పత్తి చేసేదే కాదు గాని, అలాగే ఒక సుగంధ - అంగడి."[14]

**వచనము 25.** మొదటిగా తయారు చేయబడినది క్షీణించిన తరువాత, జాగ్రత్తగా సూచనలు ఇచ్చుట ద్వారా మరి ఎక్కువ **ప్రతిష్ఠాభిషేక తైలము** తయారు చేయటకు సాధ్యపడెను. ఇవ్వబడిన సూచనలు ఆ తైలము ఉత్పత్తి చేయుట కొనసాగించుటకు ఒక తయారుచేయు విధానముగా గుర్తించబడి, ఎందుకనగా అది ఇతరులు వారి సొంత పనికి తైలము ఇదేవిధముగా తయారుచేయుటకు వ్యతిరేకముగా వారించబడెననే వాస్తవమును సూచించును (30:32, 33). దేవుని యొక్క ప్రత్యేక ఉద్దేశముల కొరకు వేరుచేయబడి, అది పరిశుద్ధముగా చేయవలెను.

**వచనములు 26-29.** ఈ వాక్యము **ప్రతిష్ఠాభిషేక తైలము** యొక్క ఉద్దేశములను తెలియపరచును. ఇది గుడారమును మరియు దాని ఉపకరణములను, అక్కడ సేవచేయు యాజకులతో పాటుగా కలిపి అభిషేకించుటకు వాడబడును. వారిని **అతి పరిశుద్ధులుగా** చేయుటకు, ఈ తైలము వారి ప్రతిష్ఠతలో వాడబడును. ఆ యాజకులు "అతి పరిశుద్ధులుగా" దానిలో మరి ప్రత్యేకముగా గుడారములో దేవుని సేవ నిమిత్తము వేరుపరచబడెను. ఇది శాశ్వతముగా ప్రతిష్ఠాభిషేక తైలము యొక్క విశిష్ట ఉద్దేశము (30:31-33).

**వచనములు 30-33. ప్రతిష్ఠాభిషేక తైలమును** ఒకవేళ ఎవరైనా ఏదైనా ఇతర పనికొరకు లేక ఏదైనా వ్యక్తిగత వాడుకకు తయారుచేస్తే, అ వ్యక్తి **తన ప్రజలలో నుండి కొట్టివేయబడవలెను**, లేక చంపబడవలెను (12:15, 19; 31:14 చూడండి). ఆ ప్రతిష్ఠాభిషేక తైలమును అనవసరంగా వాడితే దేవుడు వారిని ఎందుకు శిక్షిస్తాడు? Enns ఒక సరియైన సమాధానము ఇచ్చెను:

> దేవుని ఆదేశాలను పూర్తిగా అనుసరించకపోవడానికి మరణము ఊహించ గలిగే శిక్ష. ఒకరు, "అభిషేక తైలము మరియు ధూపము గూర్చిన అంత పెద్ద ఒప్పందం ఏమిటి?" అని అడుగుటకు ఒకరు శోధింపబడవచ్చు. ఇది ఒక బైబిలు సంబంధమైన ప్రశ్న కాదు. ఆ విషయము యొక్క వాస్తవము ఏదనగా తైలము మరియు ధూపము ఇశ్రాయేలు యొక్క భాగముపై అంత గౌరవము కలిగియుండును.[15]

దేవుడు చెప్పినట్లు ప్రతిష్ఠాభిషేక తైలము మరియు ధూపము గౌరవించుటకు అర్హమైనవి.

## ధూపద్రవ్యము (30:34-38)

**[34]మరియు యెహోవా మోషేతో ఇట్లనెను - నీవు పరిమళ ద్రవ్యములను, అనగా జటామాంసి గోపి చందనము గంధపుచెక్క అను ఈ పరిమళ ద్రవ్యములను స్వచ్ఛమైన సాంబ్రాణిని సమభాగములుగా తీసికొని [35]వాటితో ధూపద్రవ్యమును చేయవలెను; అది సుగంధ ద్రవ్యమేళకుని పనిచొప్పున కలపబడి, ఉప్పుగలదియు స్వచ్ఛమైనదియు**

**పరిశుద్ధమైనదియునైన సుగంధ ధూపసంభారము. 36దానిలో కొంచెము పొడిచేసి నేను నిన్ను కలిసికొను ప్రత్యక్షపు గుడారములోని సాక్ష్యపు మందసమునెదుట దాని నుంచవలెను. అది మీకు అతి పరిశుద్ధముగా ఉండవలెను. 37నీవు చేయవలసిన ఆ ధూపద్రవ్యమును దాని మేళనము చొప్పున మీ నిమిత్తము మీరు చేసికొనకూడదు. అది యెహోవాకు ప్రతిష్ఠితమైనదిగా ఎంచవలెను. 38దాని వాసన చూచుటకు దానివంటిది చేయువాడు తన ప్రజలలోనుండి కొట్టివేయబడును.**

**వచనములు 34, 35.** గుడార నిర్మాణమునకు మరియు దాని ఉపకరణములకు, అలాగే యాజకుల యొక్క వస్త్రములకు, ప్రతిష్ఠతకు, మరియు పనికి సూచనలు ఇవ్వబడి, ధూప వేదికపై ధూపము వేయవలసిన **ధూపద్రవ్యము** తయారుచేయు సూచనలతో ముగించెను. ఆ సూచనలు ముందుగా అభిషేక తైలమునకు సంబంధించి ఇయ్యబడినట్లు అదే విధముగా ఉండెను. (1) ఒక వివరణాత్మకమైన తయారుచేయు విధానము ఇవ్వబడెను (30:34-36). (2) అవసరమైన **సుగంధములు** అరుదు మరియు ఖరీదైనవి.[16] ఆ ప్రత్యేకముగా వాడబడిన సుగంధములు నిశ్చయముగా గుర్తించబడకుండా ఆ ధూపము తయారుచేయబడును. (3) ఆ సుగంధ ద్రవ్యము **పరిశుద్ధముగా** గుర్తించబడవలెను (30:35, 36). (4) ఎవరు కూడా వ్యక్తిగత వాడుక కొరకు దానిని తయారుచేయకూడదు (30:37). (5) ఒకవేళఈ నియమమును ఎవరైనా మీరితే, అతడు "తన ప్రజల నుండి కొట్టివేయబడవలెను" (30:38), లేక చంపబడవలెను.

**వచనము 36.** ఈ వాక్యము ఆ సుగంధ ద్రవ్యములు **పొడిచేసి ప్రత్యక్షపు గుడారములోని సాక్ష్యపు మందసము నెదుట**ఎక్కడైతే దేవుడు తన ప్రజలను **కలిసికొనునో** అక్కడ ఉంచవలెను అని చెప్పును. "పొడిచేయుటకు" లేక నుగ్గుచేయుటకు అవసరము, ఆ సుగంధములు బహుశా "ముతక బంక - ధాన్య రూపము"లో అది వాడుటకు సిద్ధపరచే వరకుమిశ్రమముగా ఉంచబడును.[17] ఈ పొడిచేసిన మిశ్రమమును "ప్రత్యక్షపు గుడారము యొక్క సాక్ష్యపు మందసము నెదుట" ఉంచుట దానిని ధూప వేదికపై అర్పించుటను సూచించును. అడ్డతెరకు దాని సామీప్యత వలన మరియు దానిని వాడే గుణమును బట్టి, ధూప వేదిక అతి పరిశుద్ధ స్థలమునకు మరియు దాని ఉపకరణములకు దగ్గరగా సంబంధము కలిగియున్నది.

**వచనములు 37, 38.** ఆ **సుగంధ** ద్రవ్యము వ్యక్తిగత వాడుకకు కాదు. ఇది కూడ, **యెహోవా కొరకు . . . పరిశుద్ధముగా** పేరుపరచబడెను.

## అన్వయము

### యాజకత్వము యొక్క ఆధిక్యము మరియు ఆపద (అధ్యాయములు 29; 30)

నిర్గమకాండము 28-30 అధ్యాయములు యాజకులను గూర్చి మరియు ప్రత్యక్షగుడారములోని వారి సేవలను గూర్చి మాట్లాడుతున్నాయి. 29వ అధ్యాయము వారి ప్రతిష్ఠతను గూర్చి మాట్లాడుతుండగా, ఈ అధ్యాయము యొక్క ఆఖరు భాగము

యాజకుని యొక్క పనిని గూర్చిన చర్చను ప్రారంభించి 30వ అధ్యాయములో కొనసాగుతుంది. పాత నిబంధన క్రింద యాజకులుగా పనిచేయడములో ఉన్న ఆధిక్యత మరియు ఆపదను గూర్చి ఈ వాక్యభాగములు తెలుపుతున్నాయి. మనము నేడు నూతన నిబంధన క్రింద ఉన్నాము గనుక, నేటికాలము కొరకు ఎటువంటి సమాంతర పాఠములను రాబట్టగలము?

*యాజకునిగా ఉండుట వలన వచ్చే ఆధిక్యత.* నిర్గమకాండము 29 మరియు 30 ప్రకారముగా, ఇతర ఇశ్రాయేలీయులు చేయలేనివాటిని యాజకులు ఆరు పనులను చేయుటకు ఆధిక్యత కలిగియున్నారని తెలుస్తుంది. (1) దహనబలి అర్పించే బలిపీఠము మీద వారు బలులను అర్పించవచ్చు (29:38-46). రోజుకు రెండుమారులు ఒక గొఱ్ఱెపిల్లను బలిగా అర్పించాలి. (2) రోజుకు రెండుమారులు ధూపముపేయు వేదికమీద ధూపము వేయాలి (30:1-19). (3) ప్రజల యొక్క పాపము కొరకు వారి పరిహారము చేసేవారు (30:10). పరిహార దినమున ధూపము వేయు వేదిక వాడబడేది. (4) ప్రజల నుండి సేకరించిన కానుకలను స్వీకరించి వాటిని పంచిపెట్టేవారు (30:12-16). జనాభాలెక్క మరియు శిస్తు విషయములో యాజకుల యొక్క పాత్రను గూర్చి వాక్యభాగము స్పష్టత ఇవ్వడం లేదుగాని, డబ్బును సేకరించి వాటిని వాడుటలో యాజకులు ముఖ్యమైన పాత్రనే పోషించారని మనము ఊహించవచ్చు. (5) వారు గంగాళములో కడిగేవారు (30:17-21). ఈ సందర్భములో గంగాళమును నిర్మించుటకు ఇవ్వబడిన సూచనలు ఎందుకు ఇవ్వబడియున్నవంటే ఈ గంగాళము యాజకుల యొక్క పాత్రకు మరియు వారి పనికి చాలా దగ్గరగా ముడిపడి ఉంది. (6) వారు ప్రతిష్ఠాభిషేక తైలమును మరియు సుగంధ సంభారములను వాడేవారు (30:22-38).

ఈ కార్యములన్నియు గొప్ప ఆధిక్యతను సూచిస్తున్నాయి. బలులను అర్పించుట, ధూపము వేయుట, పాపమునకు ప్రాయశ్చిత్తము చేయడం, ప్రత్యక్షపు గుడారములో సేవించడం, గంగాళములో శుభ్రము చేయడం, తైలమును మరియు సంభారములను వాడడం అనేవి అన్నియు ఆధిక్యముతో కూడుకున్న సంగతులు.

ఇదే విధముగా, ఈనాడు క్రైస్తవులముగా ఉన్న మనము కూడా యాజకులముగా సేవిస్తున్నాము (1 పేతురు 2:5). మనము నిత్యమూ యేసు రక్తములో కడుగబడుచున్నాము. మనము ధైర్యముతో దేవుని యొక్క సింహాసనము నొద్దకు వస్తున్నాము, ఇతరుల కొరకు విజ్ఞాపన చేస్తున్నాము, స్తుతుల బలులను అర్పిస్తున్నాము, మరియు సంఘముగా కూడి ఆరాధనలో పాలుపొందుతున్నాము (1 తిమోతి 2:1; హెబ్రీ. 4:16; 10:25; 12:38; 13:15; 1 యోహాను 1:7). ఇవన్నీ కూడా గొప్ప ఆధిక్యతలే! దేవుడు ఇట్టి ఆధిక్యతలను మనకు ఇచ్చినందుకు ఆయనకు కృతజ్ఞులైయుండాలి. వాటి యొక్క లాభాలను మనం బాగా పొందాలి, కాని వాటిని తేలికగా తీసుకోవడం గాని వాటిని కేవలం దైనందిన పారంపర్యాచారాలుగా చేయకూడదు.

*యాజకునిగా ఉండుట వలన వచ్చే ఆపద.* యాజకత్వముతో ఉన్న గొప్ప ఆధిక్యతలతో పాటు ఆపద కూడా ఉంది. దేవుడు పరిశుద్ధుడు; కాబట్టి, దేవునికి సంబంధించిన ప్రతీదీ పరిశుద్ధముగానే ఉండాలి. అత్యంత పరిశుద్ధుడైన దేవుని

సన్నిధిలో ఉండడం అనేది చాలా అపాయకరం (33:3). అధీకృతము చేయబడకుండా పరిశుద్ధమైనదానిని చూడడంగాని లేదా ముట్టడం గాని మరణమును తెచ్చిపెడుతుంది (1 సమూ. 6:19; 2 సమూ. 6:6, 7).

యాజకుని యొక్క పనిని ఒక విద్యుత్ కార్మికుని పనితో పోల్చవచ్చు. విద్యుత్ కార్మికుడు ఎంతో బలమైన వనరుతో పని చేస్తున్నాడు. ఆ విద్యుత్ కార్మికునిచే ఆ శక్తి సరిగా ఉపయోగించబడినప్పుడు, అది ఇతరులకు మరియు ఆ విద్యుత్ కార్మికునికి కూడా మంచి ఆశీర్వాదాలను తెచ్చి పెడుతుంది. కానీ, ఒకవేళ ఆ విద్యుత్ కార్మికుడు తప్పిదము చేసినట్లయితే - ఆ శక్తిని ఇష్టమొచ్చినట్లు వాడితే - దాని ఫలితాలు ఆ కార్మికునికి మరియు ఇతరులకు కూడా విపరీత పర్యావసానాలను తేగలదు. ఇదే విధముగా, యాజకుడు గొప్ప శక్తికి మధ్యవర్తిగా ఉండేవాడు. ఆ శక్తిని ఇష్టమొచ్చినట్లు వాడితే, తనకు మరియు ప్రజలకు కూడా మరణాన్ని తెచ్చిపెట్టగలదు.

నిర్గమకాండము 30లో అదే సత్యము ఉద్ఘాటించబడింది. యాజకులు చెప్పబడిన పనిని చేయనియెడల వారికి శిక్షావిధి ఉంటుందని ఈ అధ్యాయములోని ప్రతియొక్క విభాగము ఉద్ఘాటిస్తుంది. ఆ శిక్ష, అది ప్రత్యేకంగా చెప్పినా లేదా సూచించబడినా, మరణమే. ప్రజల మధ్యలో ఏ "తెగులు ఉండకుండునట్లు" జనాభాలెక్కను తీసికొనమని దేవుడు ప్రత్యేకముగా చెప్పాడు (30:12). గంగాళము విషయానికోస్తే, యాజకులు "చావక యుండునట్లు తమ చేతులను కాళ్లను కడుగుకొనవలెను" అని చెప్పబడింది (30:21). ప్రతిష్ఠాభిషేక తైలమును నిరుపయోగించిన ప్రతివాడు "ప్రజలలోనుండి కొట్టివేయబడవలెను" అని చెప్పబడింది (30:33). సుగంధ సంభారము విషయములో చూస్తే, "దాని వాసన చూచుటకు దానివంటిది చేయువాడు తన ప్రజలలోనుండి కొట్టివేయబడును" అని లేఖనము చెప్తుంది (30:38). "ప్రజలలో నుండి కొట్టివేయబడడం" అంటే మరణ శిక్షను పొందడమే.

ఆశ్చర్యంగా, ఇదే విధంగా మరణశిక్ష లేని ఒకే ఒక్క ఆజ్ఞ ఏమంటే ధూపవేదిక మీద ధూపమును వేయునప్పుడు అవిధేయత చూపే విషయము. "అన్యధూపమునైనను . . . దానిమీద అర్పింపకూడదు" అని మాత్రమే ఇక్కడ ఆజ్ఞాపించబడింది అని నిర్గమకాండము 30:9లో చూస్తాము. ఏమైనప్పటికీ, బలిపీఠము మీద "వేరొక అగ్నిని" అబీహు నాదాబులు అర్పించినప్పుడు వారిని మొత్తిన సందర్భాన్ని బట్టి చూస్తే (లేవీయ. 10:1, 2), ఈ సూచనలను అనుసరించుటలో విఫలమైన వారి మీదకి వచ్చే శిక్షను దేవుడు స్పష్టముగా చెప్పినట్లు అనిపిస్తుంది.

ఈ ఆచారములను నెరవేర్చని యెడల విధించే మరణ దండన చాలా తీవ్రముగానే అనిపిస్తుంది. కానీ, దేవుడు మానవుల ప్రమాణములను బట్టి తీర్పు తీర్చడు అని జ్ఞాపకముంచుకొని ఆయన జ్ఞానమును మరియు చిత్తమును అంగీకరించాలి. ఆయన సూచనలను చేయుటలో విఫలమైతే మరణాన్ని ఆకర్షిస్తుంది అని ఆయన యొక్క ప్రమాణాలు చెప్తే, అది అంతే. దీనికి తోడు, గొప్ప ఆధిక్యతలు గొప్ప బాధ్యతలతో వస్తాయి అని మనకు మనము గుర్తుచేసుకోవాలి. నిర్గమకాండము 30లో ప్రధానంగా సూచనలు జారీచేయబడిన యాజకులకు, తమ నుండి ఏమి ఆశించబడుతుందో వారికి తెలుసు. ఆ అర్హతలను కలిగియుండుటలో విఫలమైతే ఆ సూచనలను ఇచ్చిన దేవునికి

వ్యతిరేకముగా బహిరంగ తిరుగుబాటు చేసినట్లుగానే పరిగణించబడుతుంది. ఏ సైన్యములోనైనా, కమాండర్ యొక్క ఆజ్ఞలను నిరాకరించడం అంతే మరణమును ఆకర్షించే ఒక నేరముగా పరిగణించబడుతుంది. ఇదిలా ఉండగా, ఆ కమాండర్ అత్యంత పరిశుద్ధుడును మరియు ఈ విశ్వమును సృష్టించిన దేవుడే అయితే మరి ఈ వాక్యము ఇంకెంత నిజము కావచ్చు!

*ముగింపు.* ఇక్కడ మనకున్న పాఠము స్పష్టముగా ఉంది. దేవుని మనము ఆరాధించునంత వరకు, ఆరాధనలో దేవుడు చేసిన సూచనలను మనము పాటిస్తున్నామా లేదా అనేది దేవునికి అంత సంబంధించిన విషయం కాదు అని మనము అనుకోవచ్చు. పాతనిబంధనలోని ఉదాహరణలు వేరే విధంగా సూచిస్తున్నాయి. మనకు చాలా చిన్నవిగా అనిపించే విషయాలు దేవునికి చిన్నవి కాకపోవచ్చు. ఆరాధనకు సంబంధించిన "చిన్న" విషయాలు దేవునికి "పెద్ద" విషయాలు కావచ్చు.

## ధూపవేదిక నుండి ప్రార్థన మీద కొన్ని పాఠాలు (30:1-10)

బంగారముతో పొదిగింపబడిన ధూపవేదిక మరియు దాని మీద అర్పించబడే ధూపమును ప్రార్థనతో పోల్చవచ్చు (ప్రకటన 8:3, 4). (1) ధూపము కేవలము యాజకులచే మాత్రమే అర్పించబడేది, మరియు ప్రార్థన అనేది నేటి యాజక సమూహమైన విశ్వాసుల ప్రత్యేక ఆధిక్యత. (2) ధూపవేదిక మరియు ధూపము రెండూ అతిపరిశుద్ధ స్థలముతో దగ్గర సంబంధం కలిగియున్నాయి. ఆ ధూపము నుండి వెలువడే పొగ మరియు పరిమళ వాసన అతి పరిశుద్ధ స్థలమును నింపుతుండగా, మన ప్రార్థనలు కూడా దేవుని సన్నిధికి ఎక్కి వెళ్లతాయి. (3) ధూపమును అర్పించడం అనేది ప్రాయశ్చిత్తముతో ముడిపెట్టబడింది, మరియు పాపక్షమాపణ కొరకు క్రైస్తవులు ప్రార్థనలను చెల్లిస్తారు. (4) ప్రతి ఉదయము మరియు సాయంత్రము ధూపము వేయబడేది. ఇదే విధముగా, క్రైస్తవులు ప్రతిదినమూ ప్రార్థన చేయవలసినవారిగా ఉన్నారు. (5) ధూపము వేయు వేదిక "అతి పరిశుద్ధమైన" ప్రదేశము, మరియు ధూపమును గూర్చిన సూచనలు: "శాశ్వత కట్టడ"గా అభివర్ణించబడ్డాయి. ప్రార్థన అనేది "అతి పరిశుద్ధమైనది" - ఒక పవిత్రమైన ఆధిక్యత మరియు బాధ్యత. అది కూడా ఒక "శాశ్వతమైన కట్టడ" - క్రీస్తు తిరిగివచ్చేంత వరకు క్రైస్తవులు తప్పక చేయవలసిన ఒక కార్యము. (6) ధూపవేదికను మరియు ధూపమును నిరుపయోగపరచడం చాలా ప్రమాదకరం (లేవీయ. 10:1-3), మరియు ప్రార్థనా హక్కును క్రైస్తవులు నిరుపయోగపరచుకొనకూడదు.

## దేవుని క్రింద సమానము (30:15)

స్వాతంత్ర్య వాంగ్మూలం "మనుష్యులందరూ సమానముగా సృష్టింపబడ్డారు" అని చెప్తుంది. మోషే యొక్క ధర్మశాస్త్రములో, దేవుని దృష్టిలో ప్రతి ఒక్కరు సమానమే, మరియు క్రొత్త నిబంధనలో కూడా ఇదే విషయం నిజం. అరతులము శిస్తును దేవుడు అడిగినప్పుడు, "ధనవంతుడు ఎక్కువ చెల్లించకూడదు మరియు పేదవాడు తక్కువ

చెల్లించకూడదు" అని దేవుడు మోషేతో చెప్పాడు. చాల విధాలలో, ధనికుల నుండి మరియు పేదవారి నుండి, యౌవనుల నుండి మరియు వృద్ధుల నుండి, పురుషుల నుండి మరియు స్త్రీల నుండి ఒకే దానిని నేడు దేవుడు కోరుతున్నాడు. ఇచ్చుట విషయములో, ప్రతి క్రైస్తవుడు అతడు లేదా ఆమె ఆశీర్వదింపబడిన కొలదీ ఇవ్వవలసినవారిగా ఉన్నారు (1 కొరింథీ. 16:1, 2).

ఇదే విధంగా, క్రైస్తవులు అగుటకు అందరు కూడా ఒకేవిధమైన సువార్తకు విధేయులు కావలసియున్నది (గలతీ. 3:26-28). రక్షణను వెదకు ప్రతివారు సువార్త సందేశమును నమ్మాలి: ". . . లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతిపొందెను, సమాధిచేయబడెను, లేఖనముల ప్రకారము మూడవదినమున లేపబడెను" (1 కొరింథీ. 15:3, 4). మన పాపముల విషయములో మనము మారుమనస్సుపొంది మరియు బాప్తిస్మమందు మనలను కడుగుకొనినప్పుడు (అపొ. 2:38), మనము దేవుని పిల్లలముగాను మరియు క్రీస్తుతో వారసులముగాను అవుతాము (యోహాను 1:12; రోమా. 8:17; 1 యోహాను 3:1). యూదులకు మరియు గ్రీకులకు, పురుషులకు మరియు స్త్రీలకు, దాసులకు మరియు స్వతంత్రులకు మధ్య దేవుడు ఏ విధమైన వ్యత్యాసాన్ని చేయడు ఆయనను పిలిచే వారందరు మరియు ఆయన ఆజ్ఞలను గైకొనేవారందరు రక్షింపబడుదురు (రోమా. 10:12, 13; గలతీ. 3:28).

---

సూచనలు

[1]Umberto Cassuto, *A Commentary on the Book of Exodus*, trans. Israel Abrahams (Jerusalem: Magnes Press, 1997), 391; R. Alan Cole, *Exodus: An Introduction and Commentary*, Tyndale Old Testament Commentaries (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1973), 205; Nahum M. Sarna, *Exodus*, The JPS Torah Commentary (New York: Jewish Publication Society, 1991), 193; W. H. Gispen, *Exodus*, trans. Ed van der Maas, Bible Student's Commentary (Grand Rapids, Mich.: Regency Reference Library, Zondervan Publishing House, 1982), 281; John I. Durham, *Exodus*, Word Biblical Commentary, vol. 3 (Waco, Tex.: Word Books, 1987), 399. [2]Louis Goldberg, "Leviticus," in *Evangelical Commentary on the Bible*, ed. Walter A. Elwell (Grand Rapids, Mich.: Baker Book House, 1989), 78. [3]హెబ్రీయులకు వ్రాసిన పత్రికపై వ్రాసిన అనేక వ్యాఖ్యాతలు ఇదే వివరణకు అనుకూలంగా ఉన్నారు, వీరిలో కొందరు ఈ పుస్తకములలో చర్చించబడ్డారు: Neil R. Lightfoot, *Jesus Christ Today: A Commentary on the Book of Hebrews* (Grand Rapids, Mich.: Baker Book House, 1976), 179. The placement of the altar of incense is discussed in F. F. Bruce, *The Epistle to the Hebrews*, The New International Commentary on the New Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1964), 184-87. [4]Durham, 398-99. [5]Ibid., 401. [6]Walter C. Kaiser, Jr., "Exodus," in *The Expositor's Bible Commentary*, vol. 2, *Genesis-Numbers* (Grand Rapids, Mich.: Zondervan, 1990), 473. [7]Ovid R. Sellers, "Weights and Measures," in *The Interpreter's Dictionary of the Bible*, ed. George Arthur Buttrick (Nashville: Abingdon Press, 1962), 4:832-33. [8]Durham, 403. [9]ఈ "ప్రాయశ్చిత్తార్థము" యొక్క కారణము Gispen, 282-83. లో చర్చించబడింది. [10]Cole, 206.

[11]James Burton Coffman, *Commentary on Exodus, The Second Book of Moses* (Abilene, Tex.: ACU Press, 1985), 423లో ఇవ్వబడిన ముగింపు ఇదే. [12]Ibid., 425-26. [13]Peter Enns, *Exodus*, The NIV Application Commentary (Grand Rapids, Mich.: Zondervan, 2000), 541. [14]Cole, 207. [15]Enns, 541. [16]Durham, 408. [17]Ibid.